# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 206 | మంగళవారం 17-12-2024 | పేజీలు : 8 | వెల-6


## దేశంలో నక్సలైట్ల శకం ముగిసింది: అమిత్ షా

జగదల్‌పూర్‌లో మాజీ నక్సల్స్‌తో అమిత్ షా సమావేశం

31 మార్చి 2026 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తరిమేస్తామన్న కేంద్రహెూం మంత్రి

ఏడాది కాలంలో 287 మంది నక్సల్స్‌ను భద్రతా బలగాలు హతమార్చాయన్న షా

నక్సల్స్ జనజీవన స్రవంతిలో కలిసిపోయి అభివృద్ధికి సహకరించాలని సూచన




దేశంలో నక్సలిజం చివరి అంకంలో ఉందని, మార్చి 2026 నాటికి దానిని పూర్తిగా తుడిచిపెట్టేస్తామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. చత్తీస్‌గఢ్‌లోని బస్తర్, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన దాదాపు 30 మంది మాజీ నక్సల్స్‌తో చత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో అమిత్ షా నిన్న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో 31 మార్చి 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా రూపుమాపుతామని నొక్కి వక్కాణించారు. గత ఏడాది కాలంలో 287 మంది నక్సల్స్‌ను భద్రతా దళాలు హతమార్చాయని, 1000 మందిని అరెస్ట్ చేయగా, 837 మంది లొంగిపోయారని అమిత్ షా తెలిపారు. నక్సలిజంపై మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న కఠిన వైఖరి కారణంగా గత నాలుగు దశాబ్దాల్లో తొలిసారి పౌరులు, భద్రతా బలగాల మరణాల సంఖ్య 100 లోపునకు పడిపోయిందని వివరించారు.

## జగన్ పాపం రైతులకు శాపం




వెంటాడుతున్న రీసర్వే కష్టాలు

రుణాల రీషెడ్యూల్‌లో సమస్యలు..

భూముల క్రయవిక్రయాలకు బ్రేక్

నిలిచిపోయిన వేలాది రిజిస్ట్రేషన్లు

ఉమ్మడి కృష్ణా? జిల్లాలోనే 54 వేలు

ప్రభుత్వానికీ రూ.వేల కోట్లు నష్టం

ఒకటి కంటే ఎక్కువ సర్వే నంబర్లకు ఒకే ఎల్‌పీ

కేటాయించిన అధికారులు

హద్దులు నిర?యించడంలో అవస్థలు

భూమి విలువ నిర్ధారణలో తేడాలు

పాస్‌పుస్తకాల నిండా జగన్ పెద్ద పెద్ద ఫొటోలు.. సర్వే రాళ్లపైనా ఆయన బొమ్మలు.. ఏదో తన ఆస్తి ఉచితంగా ఇచ్చినట్టు..! రైతుల గురించి ఏమాత్రం ఆలోచించలేదు. ఆరాటం కోసం జగన్ ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే రైతులకు ఇప్పుడు శాపంగా మారింది. జగన్ చేసిన నిర్వాకానికి జనం అష్టకష్టాలు పడుతున్నారు.

జగన్ ఫొటోల పిచ్చి కాసేపు పక్కన పెడితే.. రీ సర్వే అయినా సరిగా చేయించారా అంటే అదీ లేదు. వివాదాలు పరిష్కరించకపోగా కొత్త సమస్యలు తెచ్చిపెట్టారు. అంతా తప్పుల తడక.

రికార్డులను గందరగోళం చేసేశారు. ఫలితంగా ఎంతోమంది రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకోలేని దుస్థితి. అత్యవసరాలకు భూములను అమ్ముకోలేని పరిస్థితి. రాష్ట్రవ్యాప్తంగా 6700 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే చేశారు.

రికార్డులు సరిగా లేని కారణంగా ఒక్క ఉమ్మడి కృష్ణా? జిల్లాలోనే 54,000 రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి. కర్నూలు జిల్లాలోనూ ఇదే పరిస్థితి. అటు రైతులకు సమస్యలు. ఇటు రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో ప్రభుత్వ ఖజానాకూ నష్టం.

2లో

అమరావతి బ్యూరో. . (నంది పత్రిక

## ఏపీలో రేపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన

మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవం

హాజరుకానున్న రాష్ట్రపతి ముర్ము

ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న ఏపీ గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్




రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు (డిసెంబరు 17) ఏపీలో పర్యటించనున్నారు. ఉదయం 11.30 గంటలకు రాష్ట్రపతి ముర్ము విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్టుకు రానున్నారు. మంగళగిరిలోని ఆలిండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) తొలి స్నాతకోత్సవంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా హాజరుకానున్నారు.

కాగా, ఈ స్నాతకోత్సవంలో ముర్ము 49 మంది వైద్య విద్యార్థులకు పట్టాలు, నలుగురు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ముర్ము సాయంత్రం 4.15 గంటలకు గన్నవరం నుంచి హైదరాబాద్ వెళతారు.

## చంద్రబాబు అంటేనే బ్రాండ్



అనంతపురం చీఫ్ బ్యూరో డిసెంబర్ 16 పల్లె వెలుగు

చంద్రబాబు అంటేనే బ్రాండ్

మంత్రులు సవిత, శ్రీనివాస్

మీరు అయిదేళ్లలో చేయని అభివృద్ధి కేవలం 5 నెలల్లోచేశాం

దమ్ముంటే చర్చకు రండి

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నాశనం చేశారు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

2లో

## సచివాలయంలో ముగిసిన చంద్రబాబు, పవన్ భేటీ




నేడు పోలవరం ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు

పోలవరం నుంచి చంద్రబాబు రాగానే వెళ్లి కలిసిన పవన్

సచివాలయంలో దాదాపు 40 నిమిషాల పాటు సమావేశం

2లో

ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సచివాలయంలో భేటీ అయ్యారు. ఇవాళ చంద్రబాబు పోలవరం పర్యటన ముగించుకుని రాగానే, ఆయనను పవన్ వెళ్లి కలిశారు. చంద్రబాబు, పవన్ మధ్య సమావేశం దాదాపు 40 నిమిషాల పాటు సాగింది. తన సోదరుడు నాగబాబు కు మంత్రి పదవిని ఇవ్వడంపై పవన్... సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపినట్టు తెలు స్తోంది. నాగబాబు ప్రమాణస్వీ కారం అంశంపైనా చర్చించి నట్టు సమాచారం. అంతేకా కుండా, కూటమి పార్టీల మధ్య కిందిస్థాయి నేతల వరకు సమన్వయం కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

## జనసేనలో చేరనున్న మంచు మనోజ్, మౌనిక?

మంచు మనోజ్ పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారంటూ ప్రచారం

నంద్యాల కేంద్రంగా పొలిటికల్ ఎంట్రీ ఇస్తున్నారని సమాచారం

ఈ ప్రచారంపై ఇంకా స్పందించని మనోజ్, మౌనిక

2లో




## పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు

ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టును పరిశీలించిన ముఖ్యమంత్రి

అధికారులు, ఇంజినీర్లతో సమీక్ష

నిర్మాణ పనులపై దిశానిర్దేశం




ఏపీ సీఎం చంద్రబాబు నేడు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ఏరియల్ వ్యూ ద్వారా పోలవరం ప్రాజెక్టు పరిశీలించారు. హిల్ వ్యూ పాయింట్ నుంచి కూడా పోలవరం డ్యామ్ ను పరిశీలించారు. గ్యాప్-1, గ్యాప్-2 పనులతో పాటు డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను కూడా చంద్రబాబు పరిశీలించారు. తన పర్యటన సందర్భంగా

## జగన్ పాపం రైతులకు శాపం

జగన్ సర్కారు చేసిన పాపాలు రైతులకు శాపంగా, కూటమి ప్రభుత్వానికి సంకటంగా మారాయి. నాడు నాలుగు దశల్లో 6,700 రెవెన్యూ గ్రామాల్లో అడ్డగోలుగా, హడావుడిగా చేసిన భూముల రీసర్వే ఎన్నో చిక్కులు తెచ్చిపెట్టింది. రైతులు గతంలో లేని కొత్త సమస్యలు ఎదుర్కొంటుండగా, వాటిని సరిదిద్దడం కూటమి ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. రుణాలు తీసుకోవడానికి, రీ షెడ్యూల్ చేయించుకోవడానికి రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారు. రీసర్వే జరిగిన గ్రామాల్లో భూముల క్రయవిక్రయాలు నిలిచిపోయాయి.

భూములు అమ్ముకోవాలని భావించేవారు, ఇప్పటికే విక్రయించినవారు రిజిస్ట్రేషన్లు జరక్క ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా రిజిస్ట్రేషన్ల ఆదాయం కూడా భారీగా పడిపోయింది. ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లు ఆపడం, రీసర్వే సమస్యలతో ఆదాయానికి భారీగా గండిపడింది. రీసర్వే జరిగిన గ్రామాల్లో సర్వే నంబర్లకు బదులు ల్యాండ్ పార్సిల్ (ఎల్‌పీ) నంబర్లను కేటాయించిన గత ప్రభుత్వం వాటిని ఆన్‌లైన్‌లో ఉంచింది. ఒక సర్వే నంబరులో పలు సబ్‌డివిజన్లు ఉన్నా చాలాచోట్ల అన్నింటికీ కలిపి ఒకే ఎల్‌పీ నంబరు కేటాయించారు. దాని పరిధిలో ఏ ఒక్కరు తమ భూమిని అమ్ముకోవాలన్నా ఆ నంబరు కింద ఉన్నవారందరి భూమి విస్తీర?ం చూపిస్తోంది. పాత సర్వే నంబర్లపై రిజిస్ట్రేషన్లు చేయాలంటే వాటిని నిషేధిత జాబితాలో చూపుతున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత ఎల్‌పీ నంబరు నమోదు చేస్తే రిజెక్ట్ చేస్తోంది.

### బ్యాంకు రుణాలకు తిప్పలు

రీసర్వే జరిగిన ప్రాంతాల్లో ప్రజలు భూమి తనఖా పెట్టి బ్యాంకుల్లో రుణాలు తీసుకోవాలన్నా సాధ్యం కావట్లేదు. బ్యాంకులో రుణం పొందాలంటే పట్టాదారు పాస్‌బుక్‌తో పాటు 1బీ, అడంగల్ తప్పనిసరి. పాస్‌బుక్ ఉన్నా వెబ్‌ల్యాండ్ నుంచి 1బీ, అడంగల్ రావడం లేదు. రుణాల రీషెడ్యూల్‌లోనూ ఇదే సమస్య ఎదురవుతోంది. రీసర్వే తర్వాత ఒకటి కంటే ఎక్కువ సర్వే నంబర్లకు కలిపి ఒకే ఎల్‌పీ నంబరు కేటాయించడంతో ఇలాంటి కేసుల్లో హద్దులు నిర?యించడం అసాధ్యంగా మారింది. మూడు వేర్వేరు విలువలు కలిగిన భూములకు ఒకే ఎల్‌పీ నెంబర్ ఇచ్చారు. వీటికి విలువ కట్టే సమయంలో మూడు విలువలు కాకుండా ఆ భూముల్లో దేనికి ఎక్కువ విలువ ఉంటే దాన్నే నమోదు చేస్తున్నారు. దీనివల్ల తక్కువ విలువ కలిగిన భూములకూ ఎక్కువ విలువ చూపిస్తుండటంతో కొనుగోలుదారులు నష్టపోతున్నారు. ఇలాంటి రిజిస్ట్రేషన్లన్నీ ఇప్పుడు వివాదాస్పదమయ్యాయి. ఎల్‌పీ నంబర్లు కేటాయించిన అన్ని జిల్లాల్లోనూ రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయాలంటే సబ్‌డివిజన్ చేయించుకొని రమ్మని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకటి, రెండు జిల్లాల్లో మాత్రమే కొంతమేర సబ్‌డివిజన్లు జరుగుతున్నాయి. మిగతా జిల్లాల్లో ఈ ప్రక్రియ చాలా మందకొడిగా నడుస్తోంది.

### ఖజానాకు గండి

ఈ ఏడాది భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా రూ. 14,500 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. కానీ, ఇప్పుడు రూ. 10,500 కోట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి నవంబరు వరకు రిజిస్ట్రేషన్ల ఆదాయం దాదాపు రూ. 7,000 కోట్లు మాత్రమే వచ్చింది. ఎల్‌పీ నంబర్ల సమస్యకు చెక్ పెట్టాలంటే సీసీఎల్‌ఏ, సర్వే సెటిల్‌మెంట్లు, రిజిస్ట్రేషన్ల శాఖ సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది. పాత సర్వే నంబర్లతో కూడా రిజిస్ట్రేషన్లు చేసేలా నిబంధనలు సవరించేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సిద్ధం చేసిన ప్రతిపాదనలు సీఎం దగ్గర నుంచి సర్వే సెటిల్‌మెంట్ శాఖకు చేరాయి. ఇవి అమలైతే ప్రజలకు సమస్యలు తప్పడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయమూ పెరగనుంది.

## దేశంలో నక్సలైట్ల శకం ముగిసింది: అమిత్ షా

'నక్సల్ రహిత.. డ్రగ్ రహిత ఇండియా' కలను సాకారం చేయడంలో చత్తీస్‌గఢ్ పోలీసుల క ృషిపై హెూంమంత్రి ప్రశ్నంసలు కురిపించారు. వారి సహకారాన్ని సువరా?క్షరాలతో లిఖించాలని కొనియాడారు. మిగిలిన నక్సలైట్లు కూడా హింసా మార్గాన్ని విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలసి అభివ ృద్ధికి సహకరించాలని కోరారు. మీరు లొంగిపోవాలని, జనజీవన స్రవంతిలో కలవాలని చేసిన ప్రయత్నాలు ఫలించినందుకు తాను ఈ రోజు చాలా సంతోషంగా ఉన్నానని అమిత్ షా పేర్కొన్నారు.

## సచివాలయంలో ముగిసిన చంద్రబాబు, పవన్ భేటీ

తాజా రాజకీయ పరిణామాలు, మిగిలిన నామినేటెడ్ పదవులకు తుది జాబితా రూపకల్పన, ఇతర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. అంతేకాదు, సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘనవిజయం అంశం కూడా చంద్రబాబు, పవన్ మధ్య చర్చకు వచ్చింది. రాబోయే సహకార సంఘాల ఎన్నికల్లో కూడా ఇదే విధంగా సమన్వయంతో ముందుకెళ్లాలని తీర్మానించారు.

## పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు

ఇక, పనులు జరుగుతున్న తీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అధికారులు, పోలవరం ప్రాజెక్టు ఇంజినీర్లతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతటి ప్రాధాన్యతా అంశమో వారికి వివరించారు. పోలవరం ప్రాజెక్టు భవిష్యత్ నిర్మాణాల షెడ్యూల్ ను చంద్రబాబు విడుదల చేయనున్నారు.

కాగా, పోలవరం పర్యటనలో చంద్రబాబు వెంట రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా ఉన్నారు.

## ఏపీలో రేపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన

కుటుంబ వివాదాల కారణంగా ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు ఫ్యామిలీ కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మంచు ఫ్యామిలీకి సంబంధించి ఒక ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. మోహన్ బాబు కుమారుడు మంచు మనోజ్, ఆయన భార్య మౌనిక ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్నారని చెపుతున్నారు. జనసేనలో వారు చేరుబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. నంద్యాల నుంచి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారని అంటున్నారు. అయితే ఈ ప్రచారంపై మనోజ్ కానీ, మౌనిక కానీ ఇంకా స్పందించలేదు. రాబోయే రోజుల్లో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.








## చంద్రబాబు అంటేనే బ్రాండ్

జగన్ పాలన అంతా అప్పులమయమేనని, అయిదేళ్లలో వైసీపీ చేయని అభివ ృద్ధి మేం కేవలం 5 నెలల కాలంలోనే చేసి చూపించామని, చంద్రబాబు అంటేనే బ్రాండ్ అని, ఇందుకు రాష్ట్రానికి తరలొస్తున్న వేల కోట్ల రూపాయల పెట్టుబడులే నిదర్శమని మంత్రులు సవిత, కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. తాము 5 నెలల కాలంలో చేసిన అభివ ృద్ధి చర్చకు సిద్ధమని జగన్ కు మంత్రి సవిత సవాల్ విసిరారు. గడిచిన 5 ఏళ్లలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని, ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తంచేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంఎస్ఎంల ఏర్పాటుపై శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి పెనుకొండకు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంక్షేమ సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విచ్చేశారు. ఈ సందరరేగా ఆయన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తమను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ముందుగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రాభివ ృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. ముఖ్యంగా యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో స్వయం ఉపాధి రుణాలు అందజేసి ఎంఎస్ఎంఈలు, యూనిట్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపార వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. జగన్ అయిదేళ్ల పాలన అంతా అప్పులమయమేనని మంత్రి సవిత మండిపడ్డారు. జగన్ అయిదేళ్ల కాలంలో చేయలేని అభివ ృద్ధిని సీఎం చంద్రబాబునాయుడు కేవలం 5 నెలల కాలంలోనే చేసి చూపించారన్నారు. సంక్షేమానికి కూడా ప్రాధాన్యమిస్తూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చారన్నారు. అవ్వ తాతలకు రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు, దివ్యాంగులకు రూ. 6 వేల కు పెన్షన్లు పెంచామన్నారు. ఉచిత ఇసుకతో మహిళలకు మూడుగ్యాస్ సిలిండర్లు అందజేశామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశామని తెలిపారు.

### చంద్రబాబు అంటేనే బ్రాండ్

రాయలసీమను పరిశ్రమల హబ్ ను రూపొందిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు క ృషి చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు అంటనే ఓ బ్రాండ్ అని...ఆయన పరిపాలన దక్షత చూసి ఎందరో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నారని తెలిపారు. పెనుకొండలో ఏర్పాటు చేసి కియా పరిశ్రమ వేలాది మందికి ఉపాధి కల్పిస్తోందన్నారు. త్వరలో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసి యువతకు మరింత ఉపాధి కల్పించనున్నామని తెలిపారు. ఎంతో రాజకీయ అనుభవం కలిగిన కుటుంబం నుంచి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వచ్చారని మంత్రి సవిత కొనియాడారు.

### రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నాశనం చేసిన జగన్

గత అయిదేళ్ల జగన్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా నాశనమైపోయిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎఈ యూనిట్లు నెలకొల్పి, యువతకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో అవసరాలకనుగుణంగా ఎంఎస్ఎంఈ యూనిట్లు నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా వ్యాపారాల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ ప్రాంత యువతకు, మహిళలకు మేలు చేయాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఉన్నారన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వనున్నట్లు మంత్రి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప గారు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంద సందరాలే నుంచి ఒక పాత్రను తీసుకుంటాను"

కవిత్వం రాయకుండా కవులమని చెప్పుకునే వాళ్ళ మధ్య కవిత్వం రాసి కథలని నమ్మి స్తున్న రచయిత మహి బెజవాడ. అన్వీక్షికీ పబ్లికేషన్ ద్వారా వెంకట్ శిద్దారెడ్డితో కలిసి అనేక పుస్తకాలు ప్రచురించినా, తన తొలి పుస్తకం 'గన్స్ మాన్సూన్స్' కథా సంపుటిని మాత్రం నిమ్మళంగా తీసుకొస్తున్న ఈ రచయితతో ఈ సందరరేగా సంభాషణ.

మీరు పబ్లిషర్ అయి ఉండి, ఎన్నో ఏళ్ళుగా కథలు రాసినా కూడా కథల పుస్తకం తీసుకురావటానికి ఇన్నాళ్ళు వెయిట్ చేయటానికి కారణం?

వెయిట్ చేయడం అన్నదేం లేదు. కథ రాయడమనేది అనిపిస్తే జరగాల్సిన ప్రక్రియ తప్పితే, ప్లాన్ చేసుకొని రేపొక కథ రాయాలీ ఎల్లుండి ఒక కథ రాయాలీ అని నాకు అనిపించదు. ఆ కథ నన్ను వెంటాడి, బలంగా చెప్పాలీ అనిపించినప్పుడు రాస్తాను. కథ ఎక్కువగా మగ్గాలి. ఆ కథలో చెప్పదల్చుకున్న దానికి తగ్గ కేరెక్టర్ దొరకాలి.

కచ్చితంగా జీవితం నుంచే! నా కథల్లో పాత్రలేవీ నేను స ృష్టించిన పాత్రలు కాదు, నా జీవితంలో ఉన్న పాత్రలే. వంద సందరాలే నుంచి ఒక పాత్రను తీసుకుంటాను. వంద రకాల మనుషుల్ని స్టడీ చేసినప్పుడు వాళ్ళల్లో ఉండే ఒక్కొక్క క్వాలిటీ తీసుకొని కథలో పెట్టుకుంటాను. అప్పుడది నా పాత్ర అవుతుంది.

**అంటే మీ కథల్లో పాత్రలన్నిటికీ ఆధారంగా నిజంగా మీకు తెలిసిన వ్యక్తులు ఉన్నారా?**

వ్యక్తిగా ఒకరంటూ ఉండకపోవచ్చు. వేర్వేరు మనుషుల్లో వేర్వేరు క్వాలిటీలు తీసుకుని ఒక వ్యక్తిగా తయారు చేసుకుంటాను. ఖచ్చితంగా ఇవన్నీ జీవితం లోని సందరాలే నుంచి తయారైన పాత్రలే కానీ, ఒక పాత్రకి ఒకరు ఆధారం అని చెప్పటానికి ఎవరూ ఉండరు.

మీ కథల్లో ఎక్కువమంది ఆర్టిస్ట్‌లే ప్రధాన పాత్రలుగా కనిపిస్తూ ఉంటారు ఎందుకు?


నా ద ృష్టిలో ఆర్టిస్ట్ అర్థం వేరు. చికెన్ షాపులో ముక్కలు కొట్టేవాళు ృ, బేకరీలో కేక్ తయారు చేసేవాళ్ళు, ప్రతి ఒక్కరూ ఆర్టిస్ట్‌లే. ఇంట్లో అమ్మ అన్నం ఒండుతుంది కదా, తనూ ఆర్టిస్టే. ప్రతి ఒక్కరిలో ఆర్టిస్ట్ ఉంటాడు. నేను ప్రతి ఒక్కరిలో కళాకారుడ్ని చూస్తాను. వాళ్ళే నా కథల్లోకి వచ్చారు. అంతేగానీ కవి గురించో, పెయింటర్ గురించో, నటుడి గురించో అనుకోని రాసింది లేదు.

మీ ఒక్కో కథలో ఒక్కో జీవితం కనిపించే అంత స్పాన్ ఉంటుంది. ఈ కతల్ని ఆయా పాత్రల జీవిత చరిత్రలుగా చూడొచ్చా?

ఖచ్చితంగా చూడొచ్చు. డెఫినెట్‌గా నాకు ఆ స్పాన్‌లో రాయాలని ఉంది. అందుకే నేనెక్కువ లాంగ్ ప్రోజ్ రాస్తున్నానేమో. వి. చంద్రశేఖరరావు, జి. కళ్యాణ్ రావు లాంటి వాళ్లు రాసినవి చదివినప్పుడు ఆ స్పాన్‌లో రాద్దామని అనిపించింది.

'ద డెడ్ మాన్ ఈజ్ గోయింగ్ టు సింగ్', 'మెమొరీస్ ఆఫ్ మోనోలాగ్' కథల్లో ఆంగ్లో ఇండియన్స్‌నే ప్రధాన పాత్రలుగా తీసుకొని ఎందుకు రాయాలనిపించింది?

మార్జినలైజ్డ్ మనుషుల మీద ప్రేమ నాకు. ఆసక్తి కూడా. మెజార్టీ దేశంలో మైనార్టీ ఎలా ఆలోచిస్తుంది, వాళ్ళ అంతర్గత సంఘర్షణ ఎలా ఉంటుంది... వీటిని



క్యాప్చర్ చేయాలనుంటుంది.

ఈ కథల్లో ఆలోచనలు గమనిస్తే రచయిత లెఫ్టిస్ట్ అండ్ అంబేద్కరిస్ట్ ఐడియాలజీతో ఉన్నట్టు అనిపి స్తుంది. మిమ్మల్ని పొలిటికల్ రైటర్‌గా భావించవచ్చా?

పొలిటిక్స్ అనేవి మన లైఫ్‌లో ఉంటాయి. పొలిటికల్ రైటర్స్ అంటూ ఉండరు. నేను పొలిటికల్ రైటరా అంటే, పొలిటికల్ రైటర్ కూడా! వెళ్ళి ధర్నాలు చేయకపోవచ్చు, భౌతికవాదాన్ని తీసుకొని రాయకపోవచ్చు. కానీ ఆ అంశాల మీద కథలు రాయాలని ఉంటుంది. అయితే నా శైలిలో నేను రాస్తాను.

# మాట ఇచ్చాము మాట నెరవేరుస్తున్నాం: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ







## సోలార్ ప్లాంట్ తో 300 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 16 పల్లె వెలుగు** శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తున్నామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. ఉయ్యాలవాడ మండలం గోవింద పల్లె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సోలార్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భర్త టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ తో కలిసి పాల్గొన్నారు. సోమవారం గోవిందపల్లి గ్రామం చేరుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులకు సోలార్ ప్లాంట్ నిర్వాహకులు టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 400 కోట్ల నిధులతో ఆళ్లగడ్డ నియోజకవర్గ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా సోలార్ ఇండస్ట్రీ ప్లాంటును నిర్మించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు

డిసెంబర్ 16వ తేదీ మా అమ్మ శోభనాగిరెడ్డి జయంతి నా కొడుకు వీర నాగిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ ఇండస్ట్రీ కి భూమి పూజ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు చాలా సంతోషంగా ఉంది ఆళ్లగడ్డ చరిత్రలో సువర? అక్షరాలతో గుర్తుండిపోయే రోజన్నారుఎన్నికల ప్రచారంలో భాగంగా 5 వేల మందికి ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కొందరు ఎన్నో రకాలుగా అనుకున్నారు కానీ ఆరు నెలలు పూర్తి అవ్వకముందే సోలార్ ప్రాజెక్టును నియోజకవర్గంలోని ఉయ్యాలవాడ మండలానికి తెచ్చామని ఈ ప్లాంట్లో 300 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు ఆంధ్రప్రదేశ్ అంతట ఎస్ ఏ ఈ ఎల్ కంపెనీవారు 10 కేంద్రాలలోసోలార్ ప్లాంట్ నిర్మాణం చేపట్టనున్నారని సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్ తో మాట్లాడగా ఆ పది సోలార్ ప్లాంట్లలో ఆళ్లగడ్డకు ఒక ప్లాంట్ కేటాయించడం అనేది మంచి పరిణామం అన్నారు ఆళ్లగడ్డ నిరుద్యోగ యువతీ యువకులకు ఇది ఇది మంచి శుభవార్త అన్నారు

ఆళ్లగడ్డలో జరుగుతున్న అభివృద్ధి వైసిపి నాయకులు ఎప్పుడూ మాట్లాడరు ఏమైనా అంటే గొడవలు దౌర్జన్యాలు జరుగుతున్నాయి అంటున్నారన్నారు రైతులు పండించే మంచి పంటల గురించి ఫ్యాక్షన్ నుంచి రైతులుగా మారిన ప్రజల గురించి మాట్లాడరు కేవలం ఎప్పుడు వాళ్ల స్వార్థం కోసం బురదజల్లే మాటలే మాట్లాడుతుంటారన్నారు రైతులకు అన్యాయం జరిగిందంటూ వైసీపీ నాయకులు కలెక్టర్ ను కలశారు అక్కడికి వెళ్లిన వారందరూ రైతుల భూముల లాక్కున్నవారు నాసిరకం సీడ్ ఇచ్చినవారు రియల్ ఎస్టేట్లో మోసం చేసిన వారే తప్ప ప్రతిపక్ష హోదా కలిగిన వారు ఎవరు లేరన్నారు

గతంలో ఎమ్మెల్యేగా ఉన్న వైసిపి నాయకుడు ఏమి చేతకాక మీరు ఏమైనా చేసుకోండి నాకు కమిషన్ ఇస్తే చాలు అంటూ అంగన్వాడి పాలు గుడ్లు అన్నింటిలోనూ కమిషన్ తీసుకొని ఈరోజు ఏం మాట్లాడకుండా ఉన్నారన్నారు ఏం పని పాట లేని ఒకరు ఈరోజు మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నారన్నారు

ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ యువతీ యువకులు ఎవరు లేకుండా చూసుకుంటామని మాట ఇచ్చిన ప్రకారం హామీలన్ని నెరవేరుస్తామని ఈ పరిశ్రమ ఇక్కడికి వచ్చినందుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ కు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత భూమా శోభా నాగిరెడ్డికి ఘన నివాళి









**ఆళ్లగడ్డ ప్రతినిధి పత్రిక డిసెంబర్ 16 పల్లె వెలుగు** పట్టణంలోని భూమా ఘాటులో సోమవారం దివంగత మాజీ ఎమ్మెల్యే భూమా శోభా నాగిరెడ్డి 56వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి భూమా ఘాటులో దివంగత శోభా నాగిరెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు

ఈ సందర్భంగా నియోజకవర్గానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# వంద సందరాలే నుంచి ఒక పాత్రను తీసుకుంటాను"

కవిత్వం రాయకుండా కవులమని చెప్పుకునే వాళ్ళ మధ్య కవిత్వం రాసి కథలని నమ్మి స్తున్న రచయిత మహి బెజవాడ. అన్వీక్షికీ పబ్లికేషన్ ద్వారా వెంకట్ శిద్దారెడ్డితో కలిసి అనేక పుస్తకాలు ప్రచురించినా, తన తొలి పుస్తకం 'గన్స్ మాన్సూన్స్' కథా సంపుటిని మాత్రం నిమ్మళంగా తీసుకొస్తున్న ఈ రచయితతో ఈ సందర్భంగా సంభాషణ.

మీరు పబ్లిషర్ అయి ఉండి, ఎన్నో ఏళ్ళుగా కథలు రాసినా కూడా కథల పుస్తకం తీసుకురావటానికి ఇన్నాళ్ళు వెయిట్ చేయటానికి కారణం?

వెయిట్ చేయడం అన్నదేం లేదు. కథ రాయడమనేది అనిపిస్తే జరగాల్సిన ప్రక్రియ తప్పితే, ప్లాన్ చేసుకొని రేపొక కథ రాయాలీ ఎల్లుండి ఒక కథ రాయాలీ అని నాకు అనిపించదు. ఆ కథ నన్ను వెంటాడి, బలంగా చెప్పాలీ అనిపించినప్పుడు రాస్తాను. కథ ఎక్కువగా మగ్గాలి. ఆ కథలో చెప్పదల్చుకున్న దానికి తగ్గ కేరెక్టర్ దొరకాలి.

కచ్చితంగా జీవితం నుంచే! నా కథల్లో పాత్రలేవీ నేను సృష్టించిన పాత్రలు కాదు, నా జీవితంలో ఉన్న పాత్రలే. వంద సందరాలే నుంచి ఒక పాత్రను తీసుకుంటాను. వంద రకాల మనుషుల్ని స్టడీ చేసినప్పుడు వాళ్ళల్లో ఉండే ఒక్కొక్క క్వాలిటీ తీసుకొని కథలో పెట్టుకుంటాను. అప్పుడది నా పాత్ర అవుతుంది.

**అంటే మీ కథల్లో పాత్రలన్నిటికీ ఆధారంగా నిజంగా మీకు తెలిసిన వ్యక్తులు ఉన్నారా?**

వ్యక్తిగా ఒకరంటూ ఉండకపోవచ్చు. వేర్వేరు మనుషుల్లో వేర్వేరు క్వాలిటీలు తీసుకుని ఒక వ్యక్తిగా తయారు చేసుకుంటాను. ఖచ్చితంగా ఇవన్నీ జీవితం లోని సందరాలే నుంచి తయారైన పాత్రలే కానీ, ఒక పాత్రకి ఒకరు ఆధారం అని చెప్పటానికి ఎవరూ ఉండరు.

మీ కథల్లో ఎక్కువమంది ఆర్టిస్ట్‌లే ప్రధాన పాత్రలుగా కనిపిస్తూ ఉంటారు ఎందుకు?

నా దృష్టిలో ఆర్టిస్ట్ అర్థం వేరు. చికెన్ షాపులో ముక్కలు కొట్టేవాళ్ళు, బేకరీలో కేక్ తయారు చేసేవాళ్ళు, ప్రతి ఒక్కరూ ఆర్టిస్ట్‌లే. ఇంట్లో అమ్మ అన్నం ఒండుతుంది కదా, తనూ ఆర్టిస్టే. ప్రతి ఒక్కరిలో ఆర్టిస్ట్ ఉంటాడు. నేను ప్రతి ఒక్కరిలో కళాకారుడ్ని చూస్తాను. వాళ్ళే నా కథల్లోకి వచ్చారు. అంతేగానీ కవి గురించో, పెయింటర్ గురించో, నటుడి గురించో అనుకోని రాసింది లేదు.

మీ ఒక్కో కథలో ఒక్కో జీవితం కనిపించే అంత స్పాన్ ఉంటుంది. ఈ కతల్ని ఆయా పాత్రల జీవిత చరిత్రలుగా చూడొచ్చా?

ఖచ్చితంగా చూడొచ్చు. డెఫినెట్‌గా నాకు ఆ స్పాన్‌లో రాయాలని ఉంది. అందుకే నేనెక్కువ లాంగ్ ప్రోజ్ రాస్తున్నానేమో. వి. చంద్రశేఖరరావు, జి. కళ్యాణ్ రావు లాంటి వాళ్లు రాసినవి చదివినప్పుడు ఆ స్పాన్‌లో రాద్దామని అనిపించింది.

'ద డెడ్ మాన్ ఈజ్ గోయింగ్ టు సింగ్', 'మెమొరీస్ ఆఫ్ మోనోలాగ్' కథల్లో ఆంగ్లో ఇండియన్స్‌నే ప్రధాన పాత్రలుగా తీసుకొని ఎందుకు రాయాలనిపించింది?

మార్జినలైజ్డ్ మనుషుల మీద ప్రేమ నాకు. ఆసక్తి కూడా. మెజార్టీ దేశంలో మైనార్టీ ఎలా ఆలోచిస్తుంది, వాళ్ళ అంతర్గత సంఘర్షణ ఎలా ఉంటుంది... వీటిని క్యాప్చర్ చేయాలనుంటుంది.

నేను పొలిటికల్ రైటరా అంటే, పొలిటికల్ రైటర్ కూడా! వెళ్ళి ధర్నాలు చేయకపోవచ్చు, భౌతికవాదాన్ని తీసుకొని రాయకపోవచ్చు. కానీ ఆ అంశాల మీద కథలు రాయాలని ఉంటుంది. అయితే నా శైలిలో నేను రాస్తాను.

# నంద్యాల శ్రీ రామకృష? డిగ్రీ కళాశాల నందు అనారోగ్యకరమైన ఆహారము

**నంద్యాల ప్రతినిధి :- డిసెంబర్ 17 పల్లె వెలుగు** స్థానిక నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష? డిగ్రీ కళాశాల నందు ఆరోగ్యకరమైన ఆహారము మనిషి జీవితం జీవిత శైలికి వాటిపై అవగాహన మరియు అనువాటిపైన ఉన్నత విద్యాసంస్థలు ఎలా ప్రమోట్ చేయాలి అనే వాటి పైన అవగాహన సదస్సు జరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కళాశాల డైరెక్టర్ సి జి. హేమంత్ రెడ్డి అధ్యాపక బృందం పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకురాలు ఎస్. వెంకటరావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన జీవిత శైలిలో కావాల్సిన ఆహారాన్ని ఎంతో ఆరోగ్యకరంగా తీసుకోవాలని లేకపోతే ఆరోగ్యం నశించే అవకాశం ఉంటుందని అందుకే మన పెద్దవాళ్ళు చెప్పినట్టు ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదని అనుసరిస్తూ ప్రతి ఒక్కరు కూడా వాటి జీవనశలిలో మంచి ఆహారాన్ని కలిగి ఉండాలని అప్పుడు మాత్రమే పౌష్టిగా ఆయన ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలరని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్. తేజస్విని ఉప్పు మాట్లాడుతూ నిజానికి ఈరోజు ఈ కార్యక్రమం చేయడానికి , ఒక ముఖ్య విషయాలను అందించడం పట్ల నాకు చాలా చాలా సంతోషంగా ఉందని నా వృత్తిలో అత్యుత్తమ భాగం మరియు నాకు ఇష్టమైన భాగం అని, ఆరోగ్యకరమైన ఆహారాల అమ్మకాలు మరియు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించడ అనే విషయాన్ని తెలియజేయడానికి, కుడివైపుక ఏదైనా పోషక వ్యతిరేక పోషకాలు, మన ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడానికి అన్యాయమైన స్థాయిగా పరిగణించబడతాయి. కాబట్టి నా ఆరోగ్యకరమైన జీవనశైలి రుచిగా ఉంటుంది. కాబట్టి మరొక అవకాశంగా

కార్బోహైడ్రేట్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన పెంపుడు జంతువులు తో గడపడం మానేసిన నేటి పిల్లలు టీవీ లకు మొబైల్ ఫోన్ లను వాడటం ఎక్కువగా జరుగుతుందని అందుకే

సాధారణంగా ఆర్గాన్ ఫుడ్స్ పైన మల్లుతున్నారని కానీ అవి అంత ఆరోగ్యకరం కాదు.

మరి మీరు ఎప్పుడైనా ప్రాక్టికల్ ఫుడ్స్ చూసారా? ఎరుపు రంగు లో ఉంటుంది ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదు ముఖ్యగా

గర్భిణీ స్త్రీలలో ల్యాప్‌టాప్ వాడకం మంచిది కాదు.

కావలసినవి. కాబట్టి ప్రతి మనిషి కొన్ని సూత్రాలు వ్యక్తిగతంగా పాటించాలని

పిల్లలు ఫుడ్స్ ప్లాంట్‌ను ప్యాక్ చేస్తారు న్యూట్రిషన్ టేబుల్ పదార్థాలు.

ఎందుకంటే వీటిలో

అనారోగ్య కారకాల చాల ఎక్కువగా ఉంటాయనితెలిపారు. ఒక డాక్టరు గా నేను చాల విషయాలు గమనించి మీకు ఈ విషయాలను తెలుపుతున్నాను అని

ఆహార రంగులు, కృత్రిమ రుచులు గా ఆహారాన్ని వాడటం ఆపేయాలని,కేవలం కొవ్వు కణాల బాటిల్ మాగ్నెట్, ఐస్ క్రీం వంటి



హైపోథాలమిటీని వాడకూడదని తెలిపారు. విద్యార్థులను మీ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని హెల్తీ ఫుడ్ తీసుకుంటే హెల్తీగా ఉండడం ఆలోచనతోటి ఈ కార్యక్రమమని ఏర్పాటు చేయబడినది తేజస్విని గారు చెప్పడం జరిగింది. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష? రెడ్డి మాట్లాడుతూ, మొదటి గా ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు అవగాహన కలిపిస్తున్న తేజస్విని కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కళాశాల విద్యార్థులు కూడా ఈ కార్యక్రమం పైన వారి అభిప్రాయాలు తెలిపారు.. చివరగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్. తేజస్విని ఉప్పు ని కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష? రెడ్డి, డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో అతిథులతో పాటు అధ్యాపక బృందం వెంకటరావు, దివ్యాలతా ఎం. కరుణ , విధ్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

## వెన్నెల్లో ఒక అంతరంగ ప్రయాణం

గత రెండు దశాబ్దాలలో అత్యంత ప్రయోగాత్మకమైన కథలు రాసిన రచయితలలో ప్రముఖంగా చెప్పుకోవాల్సిన పేరు భగవంతం. అతను ఈ రెండు దశాబ్దాల కాలంలో లోతైన తాత్విక, అస్తిత్వ ప్రశ్నలను అన్వేషించే ప్రత్యేకమైన కథన రూపాన్ని సృష్టించుకున్నాడు. భావుకతకి, వాస్తవికతకి మధ్య విభజన రేఖలు చెరిపి, మానవ అనుభవానికి ఉండే అనేక పొరలను ఆవిష్కరించాడు. భగవంతం కథలు తరచుగా పాఠకులను వేరే ప్రపంచం లోకి తీసుకుపోతాయి. అక్కడ వాస్తవికతకు సంబంధించిన నియమాలకు విలువ లేదు. ఒక కొత్త మార్మిక వాస్త వికత పాఠకుల అనుభవంలోకి వస్తుంది. అతని కథలు తరచుగా స్పష్టమైన వ్యాఖ్యానానికి లొంగవు. పాఠకు లను అస్పష్టతలో మిగుల్చుతాయి. కథలు క్లుప్తంగా ఉంటాయి, అయినప్పటికీ వాటిలో అనేక అర్థాల పొరలు నిండి ఉంటాయి.

భగవంతం పాత్రలు, ఎక్కువ సందరాలేలో, విచిత్ర మైన, అహేతుకమైన పరిస్థితులలో తమను తాము కనుగొంటాయి. ఈ పరిస్థితులు ఆధునిక ప్రపంచంలో జీవితం లోని దిక్కుతోచని, తరచుగా అర్థరహితమైన అంశాలను ప్రతిబింబిస్తాయి. సాహిత్యం, దృశ్య కళల మధ్య రేఖలను అస్పష్టం చేస్తూ తరచుగా తన రచనలో దృశ్యమాన అంశాలను చేర్చుతాడు. కొన్ని కథలు కొలాజ్ పెయింటింగ్స్‌లాగా ఉంటాయి. అతను మేధోపరంగా ఉత్తేజపరిచే, కళాత్మకంగా ఉల్లాసపరిచే, లోతుగా ప్రభావితం చేసే కథలను రాశాడు.

భగవంతం 'లోయ చివరి రహస్యం' కథా సంపుటిలో 'చంద్రుడు గీసిన బొమ్మలు' కథ జ్ఞాపకాలు, ఊహాశక్తి, వెన్నెల రాత్రుల సున్నితమైన ఆకర్షణను పెనవేసుకున్న అందమైన, ఉత్తేజకరమైన అనుభవాన్ని చిత్రిస్తుంది. పౌర?మి సృష్టించిన ప్రశాంతమైన, మార్మిక వాతావరణంలో లోతుగా లీనమైన కథకుడి ఆలోచనాత్మక ఏకాంతాన్ని ఇది అన్వేషిస్తుంది.

కథకుడు చాపపై పడుకుని, చంద్రుడిని చూస్తూ, తన చర్మంపై చల్లని గాలిని అనుభూతి చెందడంతో కథ మొదలవు తుంది. కథకుడి ఆలోచనలు జ్ఞాపకాల ద్వారా సాగిపోతున్న ప్పుడు, ప్రశాంతమైన నేపథ్యం మిగిలిన కథకు టోన్ సెట్ చేస్తుంది. నెమ్మదిగా కదిలే, అందమైన అస్తిత్వంగా వరి?ంచ బడిన చంద్రుడు ఈ కథలో ప్రధాన పాత్రగా మారి, కథకుడి ఆలోచనలను, భావోద్వేగాలను ప్రభావితం చేస్తాడు.

ఈ కథ చంద్రుడిని గమనించిన మానవ అనుభవాన్ని స్పృశిస్తుంది. సోక్రటీస్, ప్లేటో, బుద్ధుడు, గాంధీ వంటి చారిత్రక వ్యక్తులను ప్రస్తావించి, వాళ్ళు ఒకే చంద్రుడిని చూస్తున్నప్పుడు వారి ఆలోచనలను ఊహిస్తాడు కథకుడు. ఈ ప్రతిఫలనం కొన్ని అనుభవాల, భావోద్వేగాల కాలాతీత స్వభావాన్ని నొక్కి చెబుతూ, వ్యక్తిగతాన్ని విశ్వజనీనానికి అనుసంధానిస్తుంది.

కథలో కవి గాలి నాసరరెడ్డితో కథకుడు జరిపే సంభాషణలు కథకు లోతును జోడిస్తాయి. హైకూల గురించి, చంద్రుడిపై కవితల గురించి వాళ్ళ సంభాషణ పరస్పర సృజనాత్మక స్ఫూర్తిని, కళాత్మక ప్రేరణను తెలియజేస్తుంది. లోతైన ఆలోచనలు, అనుభూతులు సహజంగా, ప్రాకృతిక ప్రపంచ సౌందర్యంతో ప్రభావితమవుతాయనే భావనను ఇవి నొక్కి చెబుతాయి.

'చంద్రుడు గీసిన బొమ్మలు' అదుతే నైపుణ్యంతో రూపొం?దించబడిన కథ. ఇది వెన్నెల రాత్రుల దివ్య సౌందర్యం, అది ప్రేరేపించే అంతర్మథనం, ఆంతరంగిక ప్రయాణాలను చిత్రి స్తుంది. బాల్యంలోని అమాయకత్వాన్ని, నిరాడంబరతను హైలైట్ చేస్తూ వర్తమానాన్ని గతంతో కనెక్ట్ చేసే అంశం ఈ కథకు కీలకం. నిరంతరం మారుతూ ఉన్న ప్రపంచంలో నిరంతరత్వానికి ప్రతీకగా చంద్రుడు కనిపిస్తాడు. చంద్రునితో కథకుడి గాఢమైన బంధం కూడా ప్రాకృత ప్రపంచంలో ఉపశమనం, ఓదార్పు, ప్రేరణను కోరుకునే మానవ స్వభా వానికి ప్రతీక.

గతం, వర్తమానం, జ్ఞాపకాలు వాస్తవికతను నిరాటంకంగా అంటిపెట్టుకునే విధంగా కథను తీర్చిది ద్దాడు భగవంతం. కథ ఒక ప్రశాంత దృశ్యాన్ని వరి?ంచటంతో మొదలై క్రమంగా నాస్టాల్జిక్ జ్ఞాపకంగా మారుతుంది. ఈ కథా నిర్మాణం కథకుడి ఆలోచనల ద్రవత్వానికి (%టశ్రీబఱసఔఎ%) అద్దం పడుతుంది. వివిధ కాలాలు, అనుభవాల మధ్య కదులుతూ ఒక ఉత్తేజకరమైన కథనాన్ని సృష్టిస్తుంది. సారాంశంలో 'చంద్రుడు గీసిన బొమ్మలు' ఒక బహుళ పొరలు ఉన్న కథ (%శ్రీఖఎవతీవస ర్‌శతీఎ%). దాని భావోద్వేగ, తాత్విక లోతు, దాని వ్యక్తీకరణ దానిని ఆకర్షణీయమైన, ఆలోచింపజేసే కథగా చేస్తుంది.

కథ అనేది రచయిత చైతన్యపు (%ఠశీఅంఎఱశీబంఅవంం%) విస్తరణ అనే విధంగా భగవంతం కథలు ఉంటాయి. అతని కథల్లో రచయిత, కథకుడు మధ్య సరిహద్దు తరచుగా అస్పష్టంగా ఉంటుంది. కొన్ని చోట్ల రచయిత కథనం లోకి తనను తాను పాత్రగా చొప్పించుకున్నట్లుగా ఉంటుంది. కొన్నిచోట్ల రచయిత తన వైయక్తిక అనుభవాలను, ఆలోచన లను కథలోకి చొప్పించినట్లు అనిపిస్తుంది. తద్వారా, రచయిత కాల్పనిక సాహిత్యంలో వస్తుగతత్వం ఉంటుంది తప్ప, వైయక్తికాంశాలు కాదనే భావనను సవాలు చేస్తున్నట్టుగా అనిపిస్తుంది.

కథ లేక వాచకం యొక్క అర్థ నిర్మాణంలో పాఠకుడికి పాత్ర కల్పిస్తాడు భగవంతం. ఈ సంధర్భంలో ప్రముఖ ఇటాలియన్ రచయిత ఉంబెర్తో ఎకో (%ఖఎవతీశీ జుఛశీ%) మాటలు గమ నించాలి: "%్‌ష్‌ వఞ అం ఖ ఝఎఫ్ట్రఱఅవ టశీతీ జూతీశీసబఎఱఅస్త్ర అత్‌వతీజూతీమ్‌ఱశీఅ. ఎష్ట్రవ తీశీశ్రీవ శీట్‌ ష్ట్రవ తీఝఎవతీ అర్‌ శీ ఎవఏశీఎవ ఖఅఎ అత్‌వతీజూతీవ్‌ ష్ట్రవ ంఱస్త్రఅం, శీ ఖమ్‌ఱజవశ్రీఎ జూఝతీఱఎఱజూఞవ అఒ్‌ ష్ట్రవ ఎశీఅర్‌తీబమ్‌ఱశీఅ శీట ఎఝఱఅఱఅస్త్ర%."

భగవంతం కథల విశిష్టతని తెలియజేస్తాయి.

# విద్యుత్ పొదుపు పై ప్రజలకు అవగాహన కల్పించండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.

కర్నూలు, పల్లె వెలుగు బ్యూరో.......జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వాడకం పొదుపు పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందరరేగా అందుకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ రోజు రోజుకు విద్యుత్ వాడకం అధికం అవుతున్న నేపథ్యంలో విద్యుత్ వృధా కాకుండా ఆదా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. విద్యుత్ ను సమర్థవంతంగా వినియోగించుకునేలా విద్యుత్ వాడకంపై అవగాహన కల్పించాలన్నారు..పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన,వక్తృత్వపు పోటీలు, కళాశాల విద్యార్థులకు వర్క్ షాపులు నిర్వహించి విద్యుత్ సంరక్షణ పై అవగాహన కల్పించాలన్నారు.. మహిళా సంఘాలు,ఇతర వినియోగదారులకు, రైతులకు విద్యుత్ పొదుపు ఆవశ్యకత, సమర్థవంతంగా వినియోగించుకోవడంపై వివరించాలన్నారు. .వినియోగదారులకు కరపత్రాలను పంపిణీ చేసి విద్యుత్ ఆదా గురించి అవగాహన కల్పించాలని



కలెక్టర్ అధికారులకు సూచించారు..కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, ఏపీ ఎస్పీడీసీఎల్ %ాజు% ఉమాపతి,లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి...



## ఆటో వర్కర్స్ యూనియ ఏఐటియుసి

కర్నూలు పల్లె వెలుగు ....ఆటో కార్మికులకు పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ పెన్షన్తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని, భారీగా జరిమానాలు పెంచే జీఓ నెంబర్ 21, జీఓ 31 రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప కోరారు. సోమవారం ఏఐటీయూసీ నగర కార్యదర్శి జీ చంద్రశేఖర్, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షకార్యదర్శులు మధు, ఈశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి గణేష్, రాము, క్రిషా?రెడ్డి, నాగరాజు, ఈశ్వర్రెడ్డిలతో కలసి పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందరరేగా మునెప్ప మాట్లాడుతూ డ్రైవర్లకు వాహన మిత్ర వెంటనే అమలు చేయాలన్నారు. టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21, జీఓ 31 రద్దు చేసి, డీజిల్ పెట్రోల్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తగ్గిస్తామని, బ్యాడ్జి ఉన్న ట్రక్కు డ్రైవర్కి రూ.15000/- వాహన మిత్ర ఇస్తామని, డ్రైవర్లకు వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ అమలు చేస్తామని ఎన్నికలలో సీఎం ఇచ్చిన హామీలను అమలుచేసి ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ వాహన డ్రైవర్లకు బ్రతుకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచిన డీజిల్ పెట్రోల్ వంటగ్యాసు, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, టోల్ గేట్లు ఫీజులు, విద్యుత్ చార్జీలుతో రోజంతా ఆటో



నడిపినా పూట గడవడం లేదన్నారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఆటో మరియూ మోటారు వాహనాలపై పెండింగ్లో ఉన్న ఆర్.టి.ఓ. పోలీస్ ఈ-చలానా రద్దు చేయాలని, జిల్లా అర్అండ్ బీ రోడ్లులో టోల్ గేట్లు పెట్టే ప్రతిపాదన విరమించాలని, నగరంలో ఓలా, ఉబర్, రాపిడ్ వాహనాలకు ఇచ్చిన అనుమతులు ఆపాలన్నారు. కేంద్రప్రభుత్వం విడుదల చేసిన 894 గెజిట్ నోటిఫికేషన్ 2023 సి.ఆర్.పి.సి. 106(1)(2) నూతన మోటారు యాక్టు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం..





## కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ .

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 93 ఫిర్యాదులు .వృద్దులు, దివ్యాంగుల వద్దకు వెళ్ళి ఫిర్యాదులు స్వీకరించి భరోసా కల్పించిన ...జిల్లా ఎస్పీ.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.

కర్నూలు నంది పత్రిక......కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జి. బిందు మాధవ్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) ఆన్లైన్లో క్రెడిట్ కార్డు అమౌంట్ పెంచుతామని ఫోన్ చేసి, ఆర్బిఎల్ క్రెడిట్ యాప్ ఇన్స్టాల్ చేసుకోవాలని చెప్పి క్రెడిట్ కార్డు నెంబర్ వివరాలను ఎంటర్ చేయాలని చెప్పి తెలియని వ్యక్తులు సైబర్ నేరానికి గురి చేశాని నా క్రెడిట్ కార్డు నుండి రూ. 80 వేలు తీసుకున్నారని కల్లూరు మండలం, లక్ష్మీపురం గ్రామం కు చెందిన సూదేపల్లె సురేష్ ఫిర్యాదు చేశారు

2) కర్నూల్ నుండి సత్యసాయి జిల్లా, అద్దానం పల్లెకు సీడ్ పత్తి పనికి 30 మంది వలస కూలీ వెళ్ళాము. అక్కడ పనిచేయి%శీ%చుకున్న డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు గుర్తిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని గోనెగండ్ల మండలం, పెద్దమర్రివీడు గ్రామానికి చెందిన రవి ఫిర్యాదు చేశారు.

3) మా గుడిసె ను ఆక్రమించుకోవాలని నన్ను, నా బిడ్డను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న కొందరు వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, జోహారాపురం కు చెందిన దివ్యాంగురాలైన లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు.

4) వరి పంట నాశనం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని నష్ట పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని కర్నూల్ మండలం, జి. సింగవరం గ్రామానికి చెందిన లోకేష్ గౌడ్ ఫిర్యాదు చేశారు.

5) బీటెక్ చదివాను, హైదరాబాద్ ఇనోసేస్ లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి పందిపాడు గ్రామానికి చెందిన సాయి కిరణ్ రూ . 3 లక్షల 50 వేలు తీసుకొని మోసం చేశాడని న్యాయం చేయాలని పసుపుల గ్రామానికి చెందిన సాయి చరణ్ ఫిర్యాదు చేశారు.

6) ఆవులు, మేకలు ,గొర్రెలు తీసుకెళ్లిన వారి పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని దేవనకొండ మండలం, కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన బోయ బండ్లక్క ఫిర్యాదు చేశారు.

7) అందరికీ రావాల్సిన ఆస్తి భాగాలను పంచనివ్వకుండా నా కుమారుడు లోకేష్ శర్మ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూల్ , గీతాంజలి హెూమ్స్ కు చెందిన గోవిందమ్మ ఫిర్యాదు చేశారు.

8) బెంగళూరు ఐటి సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ లో జాబ్ ఇప్పిస్తామని చెప్పి చరణ్ రెడ్డి పేరుతో ఒక వ్యక్తి ఆన్లైన్లో పరిచయం అయి రూ. 40 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూల్, వడ్డె గేరి కి చెందిన ఆసిఫ్ భాష ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధరరేగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు , సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

# అర్జీలను తప్పనిసరిగా ఆన్లైన్ లో రిజిష్టర్ చేయాలి

## అర్జీదారులకు కూర్చునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, పల్లె వెలుగు పజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కు వచ్చే అర్జీలను తప్పనిసరిగా ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారం పురోగతిపై అధికారులతో సమీక్షించారు..జిల్లాలో పిజిఆర్ఎస్ కు సంబంధించి అర్జీల పరిష్కారం బాగానే ఉందని, కానీ ఇంకా మెరుగు పరుచుకోవల్సిన అవసరం ఉందన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి వచ్చిన అర్జీలను రిజిస్ట్రేషన్ చేయకుండా తీసుకుంటున్నట్లు ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అలా చేయకూడదని, అర్జీలను తప్పనిసరిగా ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు..జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో వచ్చే అర్జీలు అన్నీ ఆన్లైన్ లో నమోదు అయ్యేలా జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు,మునిసిపల్ కమిషనర్ లు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీదారులకు కూర్చునేందుకు, అర్జీలు రాసుకోవడానికి వీలుగా జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అర్జీ పరిష్కారం అయిన తరువాత ఎండార్స్మెంట్ తో పాటు అందుకు సంబంధించిన విచారణ నివేదికలను కూడా వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..అర్జీని సక్రమంగా పరిష్కరించకుండా క్లోజ్ చేస్తున్నారని, నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..అర్జీ రీఓపెన్ అయితే, తదుపరి ఉన్నతాధికారులు అర్జీ పరిష్కారంపై విచారణ చేసి నివేదికను అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అదే విధంగా అర్జీ క్లోజ్ చేసే సమయంలో సంబంధిత అర్జీదారుడితో మాట్లాడి క్లోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు తీసుకున్న తర్వాత ప్రింటెడ్ రశీదు ఇవ్వడం లేదని ఫీడ్ బ్యాక్ వచ్చిందని, రెవెన్యూ సదస్సుల్లో ప్రింటెడ్ రశీదు ఇచ్చేలా చూడాలని, అలాగే పిజిఆర్ఎస్ లో కూడా రశీదులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

రీ ఓపెన్ కేసులు పత్తికొండ ఆర్డీఓ కు సంబంధించి 6, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే పత్తికొండ కు సంబంధించి 4, కర్నూలు ఆర్డీఓ కు సంబంధించి 3, డిపిఓ కు సంబంధించి 2 పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి 7 పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన వెరిఫై చేసి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి కి ఎంపికైన విమల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ క్రీడాకారులు

శిరివెళ్ళ:పల్లె వెలుగు (యర్రగుంట్ల)బీ మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గల విమల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలలో జాతీయ క్రీడ పోటీలకు ఎంపిక అయినట్లు హెచ్ఎం అన్న గ్రెస్ సోమవారం తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులను గాలి జనని హర్షిత, ఎం. నీషాబా, ఎం. సమీరా, ఎస్. అజరన్, జి. శాలిని, శృతిక బి. నాగ శృతిక, స్వాతి సి. సాయి సాత్విక్, పి. శివ సంతోష్, సి, సుమంత్, యం. రామ్ చర్మ, ఎంపికైన క్రీడాకారులు రాజస్థాన్ లో రాష్ట్రంలో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటారని హెచ్ఎం అన్నా గ్రేస్ వివరించారు.

ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పి రాజు, సుందర్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను నిర్దేశిత సమయంలో పరిష్కరించండి



### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 13 వినతులు వెల్లువ

**కర్నూలు పల్లె వెలుగు** ..ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే సమస్యలను తప్పనిసరిగా నిర్దేశితలోపు సమయంలో పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో 13 వినతులను కమిషనర్ స్వీకరించారు. చట్ట పరిధిలోకి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని అర్జీదారులకు కమిషనర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష?, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆరోగ్యధికారి డా. కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..**

1. చింతలముని నగర్ నందు రహదారులు, మురుగు కాలువలు నిర్మించాలని, పందుల సమస్య పరిష్కారించాలని జి. ప్రభావతి, బి.వీరేంద్ర తదితరులు విన్నవించారు.

2. ఎస్.ఏ.పి. క్యాంపు నందు ఈ నెల 30 నుండి ఎస్.సి.టి. పోలీసు (సివిల్ కానిస్టేబుల్) రిక్రూట్మెంట్ జరుగుతుందని, ప్రత్యేక పారిశుద్ధ్య దళం, మొబైల్ టాయిలెట్లు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్ జి.బి. మాధవ్ కోరారు.

3. కళావతి నగర్ నందు వీధి దీపాలు వెలగటం లేదని స్థానికులు పి.నారయణ ఫిర్యాదు చేశారు.

4. వెంకటరమణ కాలనీ ప్రేమ్ నగర్ నందు జన నివాసాల మధ్య ఓ వ్యక్తి పశువులను పెంచుకుంటూ, పరిసర ప్రాంతాలను అపరిశుభ్రం చేస్తున్నారని స్థానికులు జి.లక్ష్మిపతి యాదవ్ ఫిర్యాదు చేశారు.

5. రాధానగర్, రేణుక నగర్ నందు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు స్రావన్, ఉపేంద్ర తదితరులు కోరారు.



6. వెంకటరమణ కాలనీ వీనస్ కాలనీలో మురుగునీరు కాలువల సమస్యను పరిష్కరించాలని స్థానికులు బి.క్రిష? మోహన్, బి.శివయ్య తదితరులు కోరారు.

7. టిడ్కో గ ృహం మంజూరు కాకపోయినా బ్యాంకుల్లో నగదు కట్ అవుతున్నాయని, ఆలాగే అనర్హులు కాబడినందున తాము చెల్లించిన డిడి వెనక్కి చెల్లించాలని టిడ్కో ధరకాస్తుదారులు కాంతం సునీత, డి.అనురాధ, తదితరులు అర్జీలు ఇచ్చారు.

8. బంగారుపేటలోని ఆనంద్ థియేటర్ సమీపంలో కెసి కెనాల్ వద్ద రోడ్డు విస్తరణలో తాము నివాసాలు కోల్పోయామని, తమకు గోడరాల ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర నగరపాలక స్థలంలో తాత్కాలిక నివాసాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని (షికారులు) రోడ్డు విస్తరణ బాధితులు కోరారు.

## ఎర్రగుంట్ల రామాలయం నందు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ శంఖారావం



**సిరివెళ్ల . డిసెంబర్ 16 పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల రామాలయం నందు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ శంఖారావం అవగాహన గురించి శ్రీరామసేన ఆధ్వర్యంలో హిందూ కులాల వారిగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ కర్నూల్, నంద్యాల జిల్లా విభాగ్ ప్రచారక్ సురేంద్రబాబు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సనాతన ధర్మం మనది, సనాతన దేశం మనది. కలియుగంలో సంఘటన శక్తిగా మారాలి. రాజ్యాంగం ప్రపంచానికి జ్ఞానాన్ని ప్రసాదించిన దేశం మనది. దేవాలయాల ఆదాయాన్ని కేవలం ధర్మ ప్రచారానికి మరియు సేవలకు మాత్రమే ఉపయోగించాలి 2025 జనవరి 5వ తారీకు విజయవాడలో జరిగే హైందవ శంఖారావం దేవాలయాల స్వయం ప్రతిపత్తి రక్షణా మరియు సమాజ సంరక్షణ కోసం జరుగుతున్న ఈ హైందవ శంఖారావానికి ప్రతి గ్రామం నుండి హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో బయలుదేరి రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మహానంది కండ కార్యవాహక కాశయ్య, జిల్లా కార్యకారిణి జనార్దన్ రెడ్డి, బజరంగదళ్ నంద్యాల జిల్లా సంయోజక్ నాగిరెడ్డి, సహ సంయోజక్ రాజశేఖర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు వైవి రామయ్య,సిరివెళ్ల ప్రకండ సహకార దర్శి నాగమల్లేశ్వర్ రెడ్డి, సిరివెళ్ల ప్రకండ గోరక్ష ప్రముఖ నిరంజన్, దామోదర్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్త పోలి శెట్టి దామోదర్, ఎస్ఎస్ఎఫ్ మండల కన్వీనర్ రమణ మరియు హిందూ బంధువులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు సామాజిక స్పృహ పై అవగాహన కలిగి ఉండాలి



**శిరివెళ్ళ . డిసెంబర్ 14 . పల్లె వెలుగు :** శిరివెళ్ళ లోని ఏపీ మోడల్ స్కూల్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో స్కూలు, జూనియర్ కాలేజీ విద్యార్థులకు అవయవదానంపై, నేత్ర దానంపై అవగాహన కల్పించడం జరిగింది.ఏపీ మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇస్రాత్ బేగం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, రిటైర్డ్ తహసిల్దార్ జనార్దన్ శెట్టి ముఖ్య అతిథులుగా పాల్గొనగా, సిరివెళ్ల రెడ్ క్రాస్ సభ్యులు హరిక ృష?, రెడ్ క్రాస్ డిఎఫ్ఓ అబ్దుస్ సమి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవయవదానంపై, నేత్రదానం పై అవగాహన కల్పించడమే కాకుండా, నైతిక విలువలు సామాజిక స్ప ృహ చిన్నతనం నుండి సామాజిక సేవ గురించి విద్యార్థులకు వివరించారు.ఆనంద్ గురూజీ మాట్లాడుతూ బ్రెయిన్ డెడ్ అయిన వారి నుండి మాత్రమే దాదాపు ఎనిమిది ఆర్గాన్స్ సేకరిస్తారని, చనిపోయిన వారి నుండి నేత్రములు మాత్రమే సేకరించే అవకాశం ఉంటుందని, ఇప్పటికీ మనదేశంలో లక్షలాదిమంది కార్నియా లోపంతో అంధులు గా మిగిలిపోతున్నారని, నేత్రదానం ద్వారా సేకరించిన నేత్రంల ద్వారా వీరందరికీ చూపులు ప్రసాదించే అవకాశం ఉంటుందని తెలియజేశారు

దస్తగిరి పర్ల మాట్లాడుతూ ప్రతి స్కూల్, కళాశాలలో జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్బులను ఏర్పాటు చేసి విద్యార్థులకు లలో శిక్షణ ఇవ్వడంతో పాటుగా పలు సామాజిక అంశాలపై శిక్షణ తరగతులు



నిర్వహిస్తామని తెలిపారు.రిటైర్డ్ తాసిల్దారు నేత్రదానం కన్వీనర్ జనార్దన్ శెట్టి గారు మాట్లాడుతూ జిల్లాలో నేత్రదానంపై విరివిగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే నేత్ర సేకరణలో నంద్యాల జిల్లా ప్రథమ స్థానంలో ఉండేలా క ృషి చేస్తామని తెలియజేశారు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బేగం గారు మాట్లాడుతూ చాలా విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన రెడ్ క్రాస్ బ ృందానికి ధన్యవాదాలు తెలియజేశారు భవిష్యత్తులో ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

## పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 96 ఫిర్యాదులు

### -విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం

### -నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా




**నంద్యాల క్రైమ్ . డిసెంబర్ 16. పల్లె వెలుగు** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 96 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందరరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

# ప్రజా సమస్యలను మానవతా కోణంలో పరిష్కరించండి







### -పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 187 ఫిర్యాదులు

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో. డిసెంబర్ 16. పల్లె వెలుగు** ):రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతోపాటు మానవతా కోణంలో ఆలోచించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమీక్ష నిర్వహించి, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.లి

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల సమస్యలను సావధానంగా విని పరిష్కరించే దిశలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రెండు రోజులపాటు జరిగిన కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రస్తావించిన అంశాలపై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సాగునీటి సంఘాల ఎన్నికలు విజయవంతం చేసిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారులను కలెక్టర్ అభినందించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రతి సమస్యను మానవతా కోణంలో ఆలోచించి గడువులోగా ప్రజలు సంత ృప్తి చెందే స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇవ్వడంతో పాటు సమస్య పరిష్కారానికి చివరి వరకు వేచి చూడకుండా గడువులోపే పరిష్కరించాలన్నారు. గడువులోపు నాణ్యతగా పరిష్కరించకపోవడం వల్లే జిల్లా ప్రగతి కుంటుపడుతోందన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. నగరవనం, నగర వాటికల ఏర్పాటుకు స్థలాలను అన్వేషించాలని ఆర్డీఓలను ఆదేశించారు.

ప్రతి శాఖలో ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేశామని ఇందులో చురుకైన, బాధ్యత కలిగిన అధికారులను నియమించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజాభివ ృద్ధికి సంబంధించి అన్ని శాఖల సమాచారం సమీక ృతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. జిల్లాలో జరిగే అన్ని శాఖల కార్యకలాపాలపై ప్రభుత్వం నిఘా పెట్టిందని ప్రభుత్వ ఆదేశాల మేరకు జాగ్రత్తగా పనులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఈనెల 19 నుండి 24వ తేదీ వరకు (గుడ్ గవర్నెన్స్ వీక్) సుపరిపాలన వారోత్సవాలు నిర్వహిస్తోందని ఈ మేరకు ప్రజా సర్వీసులకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంధన పరిరక్షణ - విద్యుత్ ఆదా సంబంధిత అంశాల గోడపత్రికలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సంబంధిత విద్యుత్ అధికారులు ఆవిష్కరించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు**


1) డోన్ మండలం రాయదుర్గం గ్రామ కాపురస్తురాలు కావేరమ్మ తన జీవనోపాధికి గేదెలు, ఆవులతో పాడి నిర్వహించుకునేందుకు రుణం మంజూరు చేయించాల్సిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

2) వెలుగోడు మండల కేంద్రానికి చెందిన రాజేంద్ర తాను కొన్ని సంవత్సరాల నుండి వెలుగోడు అటవీ ప్రాంతం నుండి వెదురు బొంగులు తెచ్చుకొని బుట్టలు, గంపలు, తడికెలు చేసుకొని జీవనోపాధి చేసుకునేవాడిననీ.... ప్రస్తుతం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు అడివిలోకి అనుమతించడం లేదని అడివిలోకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 187 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## జాగ్రత్తలతో ఆరోగ్యం పదిలం

**కొత్తపల్లి: డిసెంబర్ 16 పల్లె వెలుగు** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు జాగ్రత్తల పాటిస్తే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని వైద్యాధికారి దీపానాగవేణి సూచించారు. సోమవారం మండల పరిధిలోని బావాపురం గ్రామంలో వైద్యపరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటారన్నారు. వాతారణ మార్పుల వల్ల గ్రామాల్లో జలుబు, దగ్గు, జ్వరం వంటి ఆనారోగ్యాల భారిన ప్రజలు పడుతున్నారన్నారు. కాచీన నీటిని తాగడం, చేతులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చేయాలన్నారు. 104 ద్వారా అందించే వైద్యసేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా బీపీ, షుగర్, టీబీ, ఇతర వ్యాదులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. గ్రామాలలో ప్రజలు అనారోగ్యాల భారిన పడితే దగ్గరలోని ప్రభుత్వవైద్యశాలకు వచ్చి చికిత్స పొందాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ దేవకరుణమ్మ, గుర్రప్ప, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



పల్లె వెలుగు



# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని లోక్ సభలో ప్రశంసించిన లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా

## కరువు నుంచి రాయలసీమ రైతులు బయటపడడానికి ఏమైన చర్యలు తీసుచుంటున్నారా

## వాతావరణ మార్పుల ప్రాజెక్టు కొనసాగించి పాడి- పరిశ్రమ రైతులను ఆదుకోండి

## లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నలు




**బ్యూరో. డిసెంబర్ 16. పల్లె వెలుగు** :తొలిసారి లోక్ సభకు ఎన్నికైన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సమస్యలపై చక్కగా, నిర్మొహమాటంగా, ధైర్యంగా మాట్లాడడంపై సోమవారం లోక్ సభలో స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా ప్రసంశించడంతో లోక్ సభలో సభ్యులు బల్లలు తడుస్తూ హార్షం వ్యక్తం చేశారు.

నిత్యం కరువు భారిన పడుతున్న రాయలసీమ రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఏమైనా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందా అని సోమవారం లోక్ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నించింది.

రాయలసీమ రీజన్ లోని 54 మండలాలలో సకాలంలో వర్షాలు కురువక వేసిన పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని, మా నంద్యాల జిల్లాలోని 29 మండలాల్లో 16 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందని, కరువు నుంచి రాయలసీమ రైతులను బయటపడేచేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటుందా అని ఎంపీ శబరి కోరింది.

ఆంధ్రప్రదేశ్ లో 2016 న టీడీపీ ప్రభుత్వం వాతావరణ మార్పుల ప్రాజెక్టు ( క్లయిం మాటిక్ ఇంటన్స్ ప్రాజెక్టు ) ప్రవేశపెట్టి కరువు నుంచి రైతులను ఆదుకునేందుకు పాడి - పరిశ్రమ తీసుకోచ్చిందని, అయితే గత వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఏమాత్రం పట్టించుకోకుండా మూలన పడేసిందని ఆ పాడి పరిశ్రమ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం కొనసాగించేలా ఏమైన చర్యలు తీసుకుంటుందా అని లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నలు వేయగా కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రి భూపేందర్ యాదవ్ సమాధానం ఇస్తూ పాడి పరిశ్రమ ప్రాజెక్టు నిరంతరం కొనసాగుతున్నదని, ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం, నెల్లూరు, విజయనగరం జిల్లాలలో ఈ ప్రాజెక్టు అమలులో ఉందని, వాటిని కొనసాగిస్తామని, కరువు రైతులకు కేంద్రం అండగా ఉంటుందన్నారు.

# సంగమేశ్వరంలో ప్రత్యేక పూజలు



**కొత్తపల్లి: డిసెంబర్ 16 పల్లె వెలుగు** మండల పరిధిలోని సప్తనది సంగమేశ్వరంలో ఎగువ పుష్కరఘాట్వద్ద ఉన్న ఉమామహేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మార్గశిర మాసంలో ధనుర్మాసం ప్రారంభం కావడంతో లలితా దేవి అమ్మవారిని నూతన వస్త్రాలతో ఆలయ పురోహితులు అలంకరించి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శివలింగానికి కుంకుమార్చన, పుష్పార్చన, కృషా?జలాలతో అభిషేకం, మంగళహారతి వంటి విశేష పూజాక్రతులు చేసుకోన్నరు

# ఏకగ్రీవంగా ఎన్నికైన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 16 పల్లె వెలుగు** చాగలమర్రి మండలం చక్రవర్తుల పల్లె గ్రామంలో సోమవారం విజయ మిల్క్ డైరీ ప్రెసిడెంట్గా భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి నామినేషన్ వేసిన విషయం తెలిసిందే కాగా ఎన్నికలలో సింగల్ నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో భూమా జగత్ విద్యాత్ రెడ్డి ప్రెసిడెంట్గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పోలింగ్ అధికారి ప్రకటించారు ఈ సందరరేగా డిక్లరేషన్ ఫామ్ ను ఎన్నికల అధికారి భూమా జగద్విఖ్యాత్ రెడ్డికి అందజేశారు ,అంతకుముందు విజయ డైరీ ప్రెసిడెంట్ గా భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి నామినేషన్ వేశారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుండి విజయ డైరీ ప్రెసిడెంట్ గా ఉండడం జరిగిందని మళ్లీ నేడు ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ వేయడం జరిగిందన్నారు విజయ డైరీ లో జరుగుతున్న అవినీతి కచ్చితంగా అన్ని బయట పెడతానని రైతులకు ఇప్పుడు వచ్చే లాభాల కంటే అధిక లాభాలు చూపించే రాష్ట్రంలోనే దివంగత భూమా నాగిరెడ్డి పేరు నిలబెడతానని భూమా విఖ్యాత రెడ్డి అన్నారు

# వేంపెంట డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు కు వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డ్ ప్రధానం




**పాములపాడు డిసెంబర్ 16 పల్లె వెలుగు** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావుకు ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ కల్చర్ డిప్లమాటిక్ రిలేషన్స్ వారు వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డును ప్రధానం చేయడం జరిగింది. హైదరాబాదులోని, అబిడ్స్ లో ఉన్న తెలంగాణ సరస్వత పరిషత్ కార్యాలయంలో యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ- డాక్టర్ శ్రీనివాసరావు ఏలూరి ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం వేడుకల సందరరేగా కుల,మతాలకతీతంగా, మతసామరస్యంతో, మానవత్వంతో ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణకు నిరంతరము క ృషి చేస్తూ, ప్రపంచ శాంతి కొరకు అహర్నిశలు పోరాటం చేస్తూ, అనేక సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సింగపూర్ తెలుగు సమాజం సంఘం ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న ప్రపంచ సమావేశ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు సేవలను గుర్తించి ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన ప్రతినిధులు ముఖ్య అతిథి కౌన్సిల్ జనరల్ రిపబ్లిక్ ఆఫ్ మెడగాస్కర్ డాక్టర్ అరవింద కుమార్ దండమూడి, ఇతర అతిథులు యూఎస్ఏ ఇంటర్నేషనల్ ఇమిగ్రేషన్ లాయర్-కావేటి శ్రీనివాసరావు, పబ్లిషర్ ఎమినెంట్ జర్నలిస్టు న్యూయార్క్ యూఎస్ఏ సీఈవో-అలిజే ఉత్తేరైన్, శ్రీలంక బ్రిగడియర్ జనరల్ తర్మలింగం తెరేసనన్, బెంగళూరు ఉమెన్ యాక్టివిస్ట్ ప్రిన్సిపాల్ గ్రీన్ఏడెన్ పబ్లిక్ స్కూల్ డాక్టర్ వేదవతి దినేష్, ఎమినెంట్ ప్రైమ్ ఇమినెంట్ ఫెమినిస్ట్ రైటర్ జ్యలిత లు వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డును ప్రధానం చేయడం జరిగింది. హ్యూమన్ రైట్స్ డే సెలబ్రేషన్స్ కానారేన్స్ ఆన్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఛాలెంజర్స్ గురించి ఒక్కలు ప్రసంగించారు. ఈ సందరరేగా డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు ప్రపంచ మానవ హక్కులను కాపాడుతూ, మంచి సమాజ సేవకుడిగా, సమసమాజ స్థాపన కోసం, ప్రపంచ శాంతి కోసం క ృషి చేస్తూ నోబెల్ శాంతి బహుమతిని పొందాలని వక్తలు కోరుతూ శు భాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూరో సర్జన్ డాక్టర్-ఎన్.ఉదయ గౌతమ్, ఆల్టర్నేటివ్ మెడిసిన్ డాక్టర్-చమన్ సింగ్, సోషల్ సర్వీస్ శాలిని జాదస్, ఎడ్యుకేషన్ ఎంపవర్మెంట్ బి ఇందిరా శిరీష, ఇంటర్ప్రార్నర్-ఎన్.సంజయ్ కుమార్, సింగపూర్ ఉమెన్ ఇంటర్ ఇంటర్ప్రర్నెల్ సునీత రెడ్డి, మెడికల్ యునైటెడ్ నేషన్ చిహ్నా సంహిత ఏలూరి, మెడల్ యునైటెడ్ నేషన్ జాగ ృతిరావు వలదాసు, ఫుడ్ ఫర్ నీడీ అన్నదాత శేషారావు, ఇంటరాస్ట్రేల్ సంతోష్ కుమార్ బజ్జూరి, ఎన్జీవోస్ నెట్వర్క్ చైర్మన్ డాక్టర్ ఎడ్వర్డ్ సమ్యూల్ మద్దెల, తదితరులు పాల్గొనడం జరిగింది.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, చీఫ్ బ్యూరో డిసెంబర్ 16 పల్లె వెలుగు** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంత ృప్తి చెందేలా నిరీ?త గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు సంత ృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, జిల్లా వ్యవసాయశాఖాధికారి నాగేశ్వరరావు, ఎస్డీసిలు వెంకటపతి, వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ క్రీడాకారులను అభినందించిన విద్యాశాఖ అధికారి






**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 16 పల్లె వెలుగు** ):రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ పురస్కరించుకొని ముందస్తుగా శాంతినికేతన్ విద్యాసంస్థలలో జరుగుతున్న సాంస్క ృతిక కార్యక్రమాలను పరిశీలించడానికి వచ్చిన నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి ఇటీవల అనంతపురం జిల్లా కదిరి తాలూకా ఒడిసి గ్రామంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీల యందు అతి ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన శాంతినికేతన్ విద్యాసంస్థల క్రీడాకారుల జట్టును అభినందించడం జరిగింది. అంతేగాక జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాబడిన ఈ జట్టు భవిష్యత్తులో జైపూర్ నందు జరగబోవు పోటీల యందు పాల్గొనడం జరుగుతుంది. కాగా ఇదే శాంతినికేతన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి ఆర్. రిషిక్ నగేష్ అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయం. ఈ సందరరేగా ఏర్పాటుచేసిన అభినందన సభలో శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ తమ విద్యార్థి జాతీయస్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై తమ పాఠశాలకు , నంద్యాల జిల్లాకు మాత్రమే కాక ఆంధ్ర రాష్ట్రానికే వన్నె తేవడం తమకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ పోటీల్లో తమ విద్యార్థుల అసాధారణ ప్రతిభ వారిని జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించేలా చేసిందన్నారు. ఇలాంటి విజయాలు విద్యార్థుల భవిష్యత్తు ఉద్యోగ కల్పనకు ఎంతగానో తోడ్పడుతాయి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి సంఘం ఎన్నికల్లో గెలిచినా వారందరికీ అభినందనలు,

## అలాగే గెలుపుకు సహకరించిన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘువేంద్ర రెడ్డి గారు




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు**

ఈనెల 14వ తేదీ జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో కౌతాళం మండలం తెలుగుదేశం పార్టీ మరియు కూటమి కుటుంబ సభ్యులను ఈరోజు మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ గారి కార్యాలయంలో ఎన్.రాఘువేంద్ర రెడ్డి గారు,వారి సోదరులు యువనాయకులు ఎన్. రామక ృష? రెడ్డి గారు కలిసి గెలిచిన వారికి హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ గెలుపుకు సహకరించిన నాయకులకు కార్యకర్తలకు మరియు రైతు సోదరులకు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సతీష్ నాయుడు గారు,సురేష్ నాయుడు గారు,సీనియర్ నాయకులు అడిగప్ప గౌడ్ గారు వెంకటపతి రాజు గారు టిప్పు సుల్తాన్ గారు మరియు కురువ వీరేష్,చంద్ర, మహదేవ నాయుడు, మారెప్ప, చుడి శివ మహమ్మద్ హుస్సేనీ, బసవరాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమా శోభా నాగిరెడ్డి కి మంచు మనోజ్ భూమా మౌనిక దంపతులు ఘన నివాళి



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 16,పల్లె వెలుగు** ఆళ్లగడ్డ లోని భూమా ఘాట్ లో స్వర్గీయ భూమా శోభా నాగిరెడ్డి 56 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందరరేగా సోమ వారం హీరో మంచు మనోజ్, భూమా మౌనిక దంపతులు ఘాటులోని భూమా శోభా నాగిరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంచు మనోజ్ భూమా మౌనిక దంపతులను చూసేందుకు ప్రజలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు

## హెచ్.ఐ.వి నివారణకు 'మీకు తెలుసా'.కార్యక్రమం.




**వెలుగోడు డిసెంబర్ 16పల్లె వెలుగు** : హెచ్.ఐ.వి పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు " మీకు తెలుసా " ప్రచార కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు వైద్య అధికారి సిహెచ్ సౌందర్య, టీవీ సూపర్వైజర్ రాజు, మెరిబా సంస్థ అధికారి జులికేర్ అలీ ఖాన్ పేర్కొన్నారు. సోమవారం వెలుగోడు పట్టణం రోఖియాబీ దర్గా ఆవరణలో మీరు స్వఛరేద సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల (సెక్స్వల్లీ ట్రాన్స్మీటెడ్ ఇన్ఫెక్షన్ -ఎస్టిఐ) గురించి ప్రజల్లో అవగామన పెంపొం దించేందుకు " మీకు తెలుసా " "ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనాభాలో హెచ్.ఐ.వి , సుఖ వ్యాధులుల గురించి పరిజ్ఞానం,అవగాహన పెంపొందించండానికీ, సురక్షిత పద్ధతులు పాటించడానికి నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఎక్కువ మంది హెచ్.ఐ.వి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనుమానం ఉన్నవారంతా సిగ్గు పడకుండా తప్పనిసరిగా రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి హెచ్.ఐ.వి ఎలా సోకుతుంది, ఎలా నివారించ వచ్చు, వ్యాధి సోకినా వారి పట్ల ఎలా ప్రవర్తించాలనేదానిపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , యువరాజు, ఈశ్వరమ్మ, నరసమ్మ, రాజు,మెరిబా స్వచ్ఛంద సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**జూపాడుబంగ్లా డిసెంబర్ 16పల్లె వెలుగు** జూపాడుబంగ్లా మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో క్రిస్టమస్ పండగ సందరరేగా ఆర్ సి ఎం చర్చి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించబడును. మొదటి బహుమతి రూ 20,000 రెండో బహుమతి రూ 15, 000 మూడవ బహుమతి రూ 10,000 నాలుగవ బహుమతి రూ 5,000 గెలుపొందిన విజేతలకు అందజేస్తామన్నారు. క్రీడాకారులు పాల్గొనడానికి ఎంట్రీ ఫీజు రూ 300 చెల్లించవలసి ఉంటుంది . పోటీల్లోకి వచ్చిన క్రీడాకారులకుభోజన వసతులు కలదు. కబడ్డీ పోటీదారులు 26-12 -2004 ఉదయం 9 గంటల గ్రౌండ్ లో ఉండాలి. 25-12-2024 తేదీలోపు ఎంట్రీ ఫీజు చెల్లించి తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవలెను. క్రీడాకారులకు ముఖ్య సూచన: అంపైర్లదే తుది నిర?యము, సంఘం కమిటీ వారు చెప్పినట్లుగా తప్పక పాటించవలెను. ఒక్క టీములో ఆడిన వాళ్ళు మరొక టీంలో ఆడరాదు. హెూమ్ టీమ్ ప్రతి క్రీడాకారునికి ఆధార్ కార్డు తప్పనిసరి, చెప్పిన టైం లో గ్రౌండ్ లో టీం ఉండాలి. లేదంటే టీమ్ రద్దు చేయబడును. ఆహ్వానించువారు పారుమంచాల ఆర్.సి.యం విచారణ గురువు మరియు సంఘ కాపరి సంఘ పెద్దలు గ్రామస్తులు, సంపద సంప్రదించవలసిన ఫోన్ పే సౌకర్యము కలదు. 9849795625,9963702100,9963876815,9963996065,955 486186 ఈ నెంబర్లను సంప్రదించి వలెను.

## నాటుసారా స్వాధీనం, వ్యక్తి అరెస్ట్, కేసు నమోదు

### ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు.



**నందికొట్కూరు డిసెంబర్ 16(పల్లె వెలుగు** కర్నూలు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ సూచనల మేరకు నందికొట్కూరు నిలిషికారి పేటలో ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు, ఎస్సై జప్రుల మరియు సిబ్బందితో కలిసి సోమవారము ఆకస్మిత దాడులు కొనసాగించారు. ఈ దాడుల్లో నాటుసారా అమ్ముతున్న, షికారి జోహారా(34) వద్ద, 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలియజేశారు. నాటుసారా తయారీ విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుళ్లు కుమారి, శంకర్ నాయక్, పద్మనాభం, కానిస్టేబుళ్లు శివన్న, మధు ప్రసాద్ పాల్గొన్నారు..

## బెల్లం విక్రయ దుకాణాల్లో
## ఎక్సైజ్ పోలీసుల ఆకస్మిక దాడులు.

**నందికొట్కూర్ డిసెంబర్ 16 పల్లె వెలుగు** జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిఐ రామాంజనేయులు సూచనల తో సోమవారం ఎక్సైజ్ ఎస్సై జప్రూలా తమ సిబ్బందితో కలిసి పట్టణంలోని బెల్లం విక్రయిస్తున్న వ్యాపార సముదాయాలలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందరరేగా ఆయన వ్యాపార సముదాయ నిర్వహకులతో బెల్లం కయవిక్రయాలను అడిగి తెలుసుకున్నారు. తినదగిన బెల్లంతో నాటు సారా తయారు చేస్తున్నారని, బెల్లం క్రయవిక్రయాల వివరాలు చట్ట ప్రకారంగా 15 రోజులకు ఒకసారి స్థానిక ఎక్సైజ్ స్టేషన్ నందు వివరాలను తెలపాలని ఎస్సై జప్రుల్లా నిర్వాహకులకు సూచించారు. చట్టపరమైన నిబంధనలు పాటించని వారిపై లైసెన్స్ లేని బెల్లం దుకాణాలపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, పద్మనాభం, కానిస్టేబుల్స్ సుధీర్ కుమార్, మధు ప్రసాద్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో
## ప్రజా సమస్యల పరిష్కారం వేదిక.



**బేతంచెర్ల డిసెంబర్ 16 పల్లె వెలుగు** బేతంచెర్ల మండల తహసీల్దార్ కార్యాలయం నందు సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు బేతంచెర్ల మండల తహసీల్దార్ ప్రకాష్ బాబు, ఎంపీడీఓ ఫజుల్ రహమాన్, బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ మండల వ్యవసాయ అధికారి జి కిరణ్ కుమార్, అధికారులతో ఏర్పాటైన వేదికలో ప్రజలు వారి వారి సమస్యలతో కూడిన అర్జీలను అధికారులకు అందజేశారు. సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని మండల అధికారులను కోరారు. ఆదివారం బేతంచర్ల మండలం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రక ృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయలు, ఆకుకూరలు,చిరుధాన్యాల స్టాల్ ఏర్పాటు చేశారు. వివిధ సమస్యలపై వచ్చిన వారు,అధికారులు ఆకుకూరలు,కూరగాయలు కొనుగోలు చేశారు అక్కడికి వచ్చిన రైతులతో మండల వ్యవసాయ అదికారి జి.కిరణ్ కుమార్, రమాదేవిమాట్లాడుతూ ఎపిసిఎన్ ఎఫ్ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేసినందు వల్ల,రైతులకు ప్రక ృతి వ్యవసాయంపై అవగాహన కలుగు తుందని అన్నారు. రైతులందరూ ప్రక ృతి వ్యవసాయ పద్ధతులలో రైతులు పంటలు పండించుకోవాలన్నారు. రైతులు ఏక పంట విధానాన్ని కాకుండా పలుపంటల విధానం(ఎగ్రేడ్ మోడల్) మరియు ఎటిఎం మోడల్(పెరటి తోటలు)విధానంలో పండించుకుని పెట్టుబడి తగ్గించుకొని,భూసారాన్ని కాపాడుతూ, రైతులు ప్రక ృతి వ్యవసాయం చేసుకొని, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు ఉత్పత్తి చేసి ప్రజలకు అందజేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో కూడా ప్రక ృతి వ్యవసాయం ముందుకు వెళ్ళే ప్రక్రియ లో మహిళా సంఘాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలోఎంటి.రమాదేవిఎల్ఐ మహేష్ బాబుసీడీఐ సుబ్రహ్మణ్యం
ఎల్3.మౌనిక,ఎల్ 3సురేంద్రమ్మ,
కవిత, రైతులు పాల్గొన్నారు.

## బైక్ ట్రాక్టర్ ఢీ వ్యక్తికి గాయాలు



**బేతంచెర్ల డిసెంబర్ 16 పల్లె వెలుగు** బేతంచెర్ల పట్టణం ఆర్టిసి కొత్త బస్ స్టాండ్ దగ్గర సోమవారం నాడు బైకు పై వెళ్తున్న సుధాకర్ అను వ్యక్తికి,ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢికొని సుధాకర్ కాలుకు బలమైనగాయాలయ్యాయి. ఈప్రమాదంను దగ్గరినుండి గమనించిన వారు స్థానిక ఆస్పత్రికి చేర్చారు.

## ఎస్ డి ఆర్ వరల్డ్ స్కూల్, ఆకాంక్ష జూనియర్ కాలేజ్ యొక్క
## దశమ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రివర్యులు
## ఎన్ఎండి ఫరూక్ , హాస్యనటుడు పద్మశ్రీ బ్రహ్మానందం

**నంద్యాల జిల్లా బ్యూరో:-డిసెంబర్ 16 పల్లె వెలుగు**

నంద్యాల పట్టణ శివారులో ఉన్న ఎస్ డి ఆర్ వరల్డ్ స్కూల్, ఆకాంక్ష జూనియర్ కాలేజ్ యొక్క దశమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం సాయంకాలం ఘనముగా కన్నుల విందుగా విజయవంతముగా జరిగాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మరియు చలనచిత్ర పరిశ్రమ ప్రముఖ హాస్య నటుడు విద్యావేత్త పద్మశ్రీ బ్రహ్మానందం పాల్గొనడం జరిగింది. ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సును ఎన్నుకొని అందులో ప్రతిభ కనబరచాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమములో 800 మంది విద్యార్థులు వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని. పదివేల మందికి పైగా తల్లిదండ్రులు పాల్గొనడం జరిగిందని . ఇంతటి అదుతేమైన కార్యక్రమమునకు వచ్చినందుకు సంతోషాన్ని ప్రకటిస్తూ ఇంతటి చక్కని కార్యక్రమాన్ని మొదటి నుండి పర్యవేక్షించిన సంస్థ అధినేత శనివారపు కొండారెడ్డి గారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ బ్రహ్మానందం విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యను విద్యార్థి ఇష్టంగా చదవాలి కానీ కష్టంగా చదవకూడదు, తల్లిదండ్రులు ఎవరూ కూడా తమ పిల్లల మీద మానసికమైన ఒత్తిడి కి గురి చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి , మైన్స్ ఓనర్ దస్తగిరి రెడ్డి , జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి , గుండం శేషి రెడ్డి , పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ విజయ్ శేఖర్ పాల్గొనడం జరిగింది.



## సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి.


**కొత్తపల్లి: డిసెంబర్ 16 పల్లె వెలుగు** ప్రజలకు సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ ఉమారాణి అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేధిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎటువంటి సమస్య ఉన్నా సరే అధికారుల దృష్టికి తీసుకురావాలని. సూచించారు. ప్రజల సమస్యలను తీర్చేందుకు ఎప్పుడు ముందుఉండామన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేధికను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందులో భాగంగానే భూ సర్వే కోసం రెండు, పుట్టిన రోజు సర్టిఫికేట్లకోసం రెండు ధరఖాస్తులు వచ్చాయని వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు.

## జాయాకర్ క్రిస్టియన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
## జర్నలిస్టులకు వస్త్రములు పంపిణీ..




**కర్నూలు పల్లె వెలుగు .** కర్నూలు పట్టణంలోని నలుగోట్ల రాజమ్మ ప్రేయర్ హౌస్ స్టాంటన్ పురం చర్చి నందు కర్నూల్ పోలము బాప్టిస్ట్ సంఘముల సమాజము మరియు జయకర్ క్రిస్టియన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందరరేగా ఎలక్ట్రానిక్ మరియూ ప్రింట్ మీడియా మిత్రులకు సమాజంలో వారు చేస్తున్న పనిని గుర్తించి వారిని రెవ. ఎస్. జయకాంత్ క్రిస్టియన్ ఎస్టీ బీసీ రీజినల్ సెక్రెటరీ క్రైస్తవ హక్కుల పరిరక్షణ పోరాట నాయకుడు మీడియా మిత్రులను శాలువాతో సన్మానించి నూతన వస్త్రాలు మరియు క్యాలెండర్సు మరియు బైబిల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేపీబిఎస్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ రెవ.ఏ. ప్రభుదాస్ క్రిస్టియన్ మరియు రెవ.పి వినయ్ క్రిస్టియన్ మరియు రెవ.బి,సౌల్ రాజు క్రిస్టియన్ మరియు,రెవ .జి.కరా?కర్ క్రిస్టియన్ .మరియూ జర్నలిస్టులు, ఆనందు,శ్రీనివాసులు రామక ృష?, రామస్వామి,మధు, శివశంకర్, పరమేష్, బైజు బాబు, ప్రసాదు, భూపాల్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## తల్లి కూతుర్లను కాపాడి వారి కుటుంబ సభ్యులకు
## అప్పగించిన ఆత్మకూరు పోలీసులు



**ఆత్మకూర్. డిసెంబర్ 16 పల్లె వెలుగు** :ఆత్మకూరు మండలానికి చెందిన సిద్దాపురం గ్రామం నందు మేరీ మరియు ఈశ్వర్ భార్యాభర్తలు గొడవపడి మేరీ అనే అమ్మాయి తన సొంత పుట్టినిల్లు అయిన ఎస్ ఎన్ తాండ గ్రామానికి రావడం జరిగింది. మరల ఫోన్ నందు భార్యాభర్తలు గొడవపడి ఇంటి నుండి తన కూతుర్లను రేణుక వయసు 15 మరియు నవీన వయసు 8 సంవత్సరాలు లను తీసుకుని చనిపోతాను అని చెప్పి బయలుదేరి రాగా ఆ విషయాన్ని మేరి తల్లి మరియు భర్త ఈశ్వర్ ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కి వచ్చి చెప్పగా వెంటనే స్పందించి ఎస్పీ మరియు ఆత్మకూరు డిఎస్పి ఆదేశాల మేరకు సెలోనే లొకేషన్స్ ఆధారంగా ఆమె ట్రాక్సు కనుగొని శ్రీశైలం నందు కనుక్కొని పట్టుకుని పోలీస్ స్టేషన్కు తీసుకుని వచ్చి కౌన్సిలింగ్ చేసి ఆమె తల్లికి అప్పగించడమైనది.

## మాల మహా గర్జన సభలో పాల్గొన్న రాయలసీమ
## నాయకులు యన్.అబ్రహం, కే.అంకన్న.





**పాములపాడు డిసెంబర్ 16 పల్లె వెలుగు** గుంటూరులో జరిగిన మాల మహా గర్జన భారీ బహిరంగ సభకు పాములపాడు నుండి జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల్ల.అబ్రహం, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ల ఆధ్వర్యంలో రెండు వాహనాలలో వెళ్లి పాల్గొనడం జరిగింది. మాలల మహా గర్జన సభలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షులు మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ మరియు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,న్యాయవాది జగ్గారపు మల్లిఖార్జులతో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు యన్.అబ్రహం లు చర్చించడం జరిగింది. ఈ సందరరేగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మేము ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ కొరకు కమిటీలు వేయడము దారుణమని అన్నారు. అన్నదమ్ములుగా ఉన్న మాల మాదిగ సోదరులను కేవలం రాజకీయ లబ్ధికోసం కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాల ఆడుతున్న డ్రామా అని అన్నారు. ఏ ఎలక్షన్లు వచ్చిన వర్గీకరణకు మద్దతు ఇచ్చే పార్టీలను ఓటు అనే ఆయుధంతో ఓడగొడతామని హెచ్చరించారు.

మాలల మహాగర్జన గుంటూరు మీటింగ్ కి వచ్చిన ప్రతీ మాల సోదర,సోదరిమనులకు నా అభినందనలు. మీటింగుకు రాకుండా ఉన్న మాల కులంలో ఉండిరిజర్వేషన్స్ లో పదవులు పొందిన అనుభవించిన, అనుభవిస్తున్న వార్డ్ మెంబర్లు,సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసిలు, కౌన్సిలర్లు,జడ్పీ చైర్మన్స్, ఎంఎల్ఏలు ఎంఎల్సీలు, ఎంపీలు, మంత్రులు,మాజీలు అయిన వాళ్లకు రాజకీయ ఉద్దండుల అందరికి కూడా పేరుపేరునా మ నమస్కారాలు పెడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నాగేష్, లాజరస్, ఇస్కాల ఎం.జాన్ బాబు, కే.నాగరాజు, దామగట్ల నల్లమల్ల ఏసన్న, కే.రఘు, కే.తిలక్, నల్లమల దాసు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105,
Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959